నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు ఘన స్వాగతం

నవతెలంగాణ-మహబూబ్ నగర్

విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో పాల్గొని పతకాలు సాధించి బుధవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులను జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో మైనార్టీ నాయకుడు మహమూద్ అలీ సనా తదితరులు స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటేష్, మహమూద్, కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, విద్యార్థులు మహమ్మద్ హుజేఫ్ షరీఫ్, మారియ బేగం, ఆయేషాబేగం,సాబేర్ పాషా, సూఫియన్ అలీ, అమాన్ అలీ, హఫీసా బేగం, బి నిఖిల్, సాయి ప్రణీత్ పాల్గొన్నారు.

అగ్గిరాజుకుంటే 'మసి'

- వేసవిలో ప్రమాదాలు జరిగే అవకాశం
- 50 వేల జనాభాకు ఒక అగ్నిమాపక కేంద్రం ఉండాలి
- 90 స్టేషన్లకు ఉన్నవి 15 మాత్రమే
- రెండున్నర లక్షల హెక్టార్ల పరిధిలో అమ్రబాద్‌లో ఒకేస్టేషన్
- స్టేషన్‌లో వేదిస్తున్న ఖాళీల కొరత

వేసవి వచ్చిందంటే చాలు పాలమూరు జిల్లాలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరుగుతాయి.మైదాన ప్రాంతాలలోనే కాదు దట్టమైన అటవీ ప్రాంతంలో సైతం అగ్గి రాజుకుంటుంది.అగ్ని ప్రమాదాలు జరిగితే నివారణ చర్యలు తీసుకునే అగ్నిమాపక కేంద్రాలు సరిపడా లేవు.50 వేల జనాభాకు ఒక ఫైర్ స్టేషన్ ఉండాలి. అయితే ఉమ్మడి జిల్లాలో 45 లక్షల జనాభాకు 90 అగ్నిమాపక కేంద్రాలుండాలి. కాని 15 అగ్ని మాపక కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. ముఖ్యంగా రెండున్నర లక్షల హెక్టార్ల వీస్తీర్ణంలో కేవలం అమ్రబాద్‌లో ఒకే ఫైర్‌స్టేషన్ ఉండటం చేత మంటలు ఆర్పడంలో విఫలం చెందుతున్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని మంటల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజలు కోరుతున్నారు.


ఫైల్ ఫోటో


ఫైల్ ఫోటో

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలున్నాయి. 15అగ్నిమాపక కేంద్రాలున్నాయి. అమ్రబాద్‌లో ఒకటి అదనంగా ఏర్పాటు చేశారు. ఔట్‌సోర్సింగ్ కింద కల్వకుర్తి అగ్నిమాపక కేంద్రం నడుస్తోంది. అగ్ని ప్రమా దాలకే గాకుండా ప్రకృతి విపత్తులు రోడ్డు ప్రమాదాలు, వరదలు, భూకంపాలు, రైలు ప్రమాదాలు నీటి ప్రమాదాలు జరిగినా అగ్నిమాపక సిబ్బంది రక్షిస్తారు. సాధ్యమైనంత వరకూ ప్రాణ ఆస్తినష్టం జరగకుండా కాపాడుతారు.అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో కళ్లజోళ్ల, దుస్తులు ప్రత్యేకంగా అవసరముంటుంది. లైఫ్ సేవింగ్ జాకెట్ల ద్వారా బాధితులను ఆదుకోవాల్సి ఉంది. గజ ఈతగాళ్లు సైతం వీరి పరిధిలోనే ఉంటారు.

ఉమ్మడి జిల్లాలో 45 లక్షల జనాభా ఉంది. ప్రతి 50 వేలకు ఒక ఫైర్ స్టేషన్ ఉండాలని నిబంధనలు ఉన్నాయి.ఈ నిబంధనల ప్రకారం 90 ఫైర్‌స్టేషన్‌లు ఏర్పాటు చేయాల్సింది.అయితే 14 నియోజకవర్గాలకు కేవలం 15 మాత్రమే అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండున్నర లక్షల హెక్టార్ల నల్లమల అడవిలో కేవలం ఒక అగ్నిమాపక కేంద్రం మాత్రమే ఉంది.వేసవిలో నల్లమలలో తరచుగా అగ్ని ప్రమాదాలు జరిగి చెట్లు, అడవి జంతువులు దహించుకపోతాయి. పోయిన వేసవిలో నల్లమలలో 20 అగ్నిప్రమాదాలు జరిగాయి. సుమారు వెయ్యి హెక్టార్ల అడవిదగ్ధమైయ్యింది.దీంతో అరుదైన అడవి జంతువులు సైతం చనిపోయాయి.నాగర్‌కర్నూల్ జిల్లాలో గత ఏడాది జనవరి 24 నుంచి సెప్టెంబరు 24 వరకు 66 అగ్ని ప్రమాదాలు జరిగాయి.వనపర్తిలో34, గద్వాలలో 26, నారాయణపేటలో 35, మహబూబ్‌నగర్‌లో 64 అగ్ని ప్రమాదాలు జరిగాయి. నాగర్‌కర్నూల్ జిల్లా గుమ్మకొండ బ్రిక్స్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో 1.70 కోట్ల ఆస్తి జరిగింది. ఎల్ అండ్ టి కేబుల్ ప్రమాదంలో 10 మంది చనిపొగా 10 మృతి చెందారు. 13 మందిని కాపాడారు. 3 కోట్ల 68 లక్షల 28వేల ఆస్తి నష్టం జరిగింది. 5,59,17000 ఆస్తిని కాపాడారు. సిర్సవాడ వాగులో ఇరుకున్న 9 మందిని సురక్షితంగా కాపాడారు.వరదల సమయంలో నాగర్‌కర్నూల్ పట్టణం బీసీ కాలనీలో ఇరుకున్న 11మందిని కాపాడారు.

ఒక్కో స్టేషన్‌కు 11 మంది సిబ్బంది ఉండాలి.తాజాగా 6 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పురాతన కాలం నాటి వాహనాలే ఉన్నాయి.వీటి స్థానంలో కొత్త వాహనం ఏర్పాటు చేస్తే...మంటలు ఆర్పే అవకాశాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రాలపై దృష్టి పెట్టి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగహన కల్గి ఉండాలి

రైతులు, ప్రజలు అగ్ని ప్రమాదాలపై అవగహన కల్గి ఉండాలి. ప్రమాదాలు జరిగిన వెంటనే ఆందోళన చెందకుండా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలి.ముఖ్యంగా పెద్ద భవనాలకు పాఠశాలలు, ఆస్పత్రులు విల్లాలకు ఎన్‌ఓసీ తప్పనిసరిగా తీసుకోవాలి. ముఖ్యంగా నిరక్షరాస్యత వల్ల ఈ ప్రమాదాల నివారణ సాధ్యం కావడం లేదు. ప్రతి ఒకరూ అగ్ని ప్రమాదాలను నివారణ గురించి తెలుసుకోవాలి.సిబ్బందికి వెసలు బాటు కోసం 24 గంటల విధులు కాకుండా 8 గంటల పని కల్పిస్తే.. మరింత పటిష్టంగా మంటలు ఆర్పే విధంగా చర్యలు తీసుకుంటాం.

వింజమూరి కృష్ణమూర్తి, ఫైర్ ఆఫీసర్ నాగర్‌కర్నూల్

జేఈఈ-2025 ఫలితాలలో "రిషి" హవా..



నవతెలంగాణ -మహబూబ్ నగర్

జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారని రిషి విద్యాసంస్థల చైర్మన్ చంద్రకళ వెంకట్ తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి విడుదలైన ఈ ఫలితాలలో జేఈఈ-మెయిన్స్ మొదటి విడత పరీక్షలో అత్యధిక పర్సంటేల్ సాధించిన రిషి విద్యార్థులు వరుసగా సాయి సుజన్ రెడ్డి 98.40,సాయి అక్షయ 97.80, తరుణ్ సాయి 96.75, సాహితి రెడ్డి 95.77, జోయా 95.09, ప్రణీత్ కుమార్ రెడ్డి 94.96, స్వర్ణ కుమారి 93.64, ఇస్రార్ 92.09, రోహిత్ 91.61, ఈశ్వర్ 91.61,మనోజ్ఞ 91.20, నివేదిక 91.20 మరియు అత్యధిక విద్యార్థులు ఉత్తమ పర్సంటేల్ సాధించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా రిషి జూనియర్ కళాశాల అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం అభినందించారు.

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్

నవతెలంగాణ-జడ్చర్ల

స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లు కల్పిం చాలని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని జడ్చర్ల మండల తాహసీల్దార్ బ్రహం గౌడ్‌కు బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ,జాగృతి సేన నాయకులు, బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల రూపాయలప్రజాధనాన్ని ఖర్చు చేసి సమగ్ర కుటుంబ సర్వే, చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్ ల పెంపు కోసం హైకోర్టు ఆదేశాల మేరకు డెడికేషన్ కమిషన్, చైర్మన్, బీసీ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని సామజవర్గాలకు చెందిన ప్రజలతో విన్నతులు స్వీకరించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వంఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్వహించిందన్నారు.కానీ ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ జనాభా 42.25శాతం లెక్కలను సామజిక వర్గం ప్రజలు విశ్వసించడం లేదన్నారు.గత ప్రభుత్వం నిర్వహించిన సకలజనుల సర్వే ఆధారంగా రాష్ట్రంలో బీసీల జనాభాప్రస్తుతం 56శాతం, ఈబీసీ జనాభాతో కలిపి 66శాతం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనాభా లెక్కల పై పునః సమీక్ష చేపట్టాలన్నారు.అవసరమైతే మళ్లీ సబ్బండకులాల గణన చేపట్టి స్థానిక సంస్థలు



ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించాలన్నారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్,జిల్లా నాయకులు గోపాల్, కట్ట మురళి పట్టణ అధ్యక్షులు శివరాములు, శివశంకర్,మండలప్రచారకార్యదర్శి రాములు పట్టణప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయకార్యదర్శివెంకటేష్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు

- ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికల అర్‌అర్‌లు, ఏఅర్. ఓలు,నోడల్ అధికారులు హాజరు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్‌లతో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమం లో ట్రైనర్ లు ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు,పోలింగ్, కౌంటింగ్‌వరకు ప్రతిదశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి,ఆమోదించినవి,తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు.శిక్షణ పొందిన ట్రైనర్ లు ఆకుల మహేష్,నాగ రాజు,దానం రవీందర్,శ్రీనివాస రెడ్డి లు ఎన్నికల నిర్వహణ లో పలు అంశాల పై వివరించి సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీ.డిప్యూటీ సిఈఓ ఎస్. ముషాహిధా బేగం,సి.ఎం. ఓ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాబు మేళలో 20 మంది ఎంపిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబు మేళలో 20 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ సహకారంతో కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్,ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబు మేళలో 170 మంది అభ్యర్థులు పాల్గొనగా.20 మంది ఎంపిక చేసినట్లు వెల్లడించారు.ఎంపికైనటువంటి అభ్యర్థులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డా. హరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ,టీఎస్ కే సీకమిటీ మెంబర్స్ ,టిఎస్‌కేటి ,ఎస్ కే సిమెంటర్ పి స్వరూప తదితరులు పాల్గొన్నారు.


పరిశుభ్రతతోనే విద్యార్థులు ఆరోగ్యం

నవ తెలంగాణ -మిడ్జిల్



వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి అంటురోగాలు రావని విద్యార్థులు పారిశుభ్రత పాటించాలని, పౌష్టి కాహారం తీసుకుంటే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ సౌజన్య అన్నారు. బుధవారం మండలంలోని వస్పుల గ్రామంలో ఎస్సీ బాలుర వసతిగృహం120 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ రాబోవు వేసవి కాలంలో విద్యార్థులు మంచినీరు ఎక్కువ తీసుకో వాలని, పరీక్షల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కూడా ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారని చెప్పారు. వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వము ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వం అందిస్తున్న సహకారం తీసుకొని చదువులలో ,క్రీడలలో రాణించాలని సూచించారు. వసతి గృహాలల్లో చదువు కున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ బాబురావు, అయ్యూబ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఏఎన్ఎం పారిజాత, ఆశా కార్యకర్త లక్ష్మమ్మపాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నవ తెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వ నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు చెప్పారు.బుధవారం మున్ననూర్ గ్రామ శివారులోని దుందిబి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు దుందుభి వాగు వద్దకు వెలి చూడగా ఒక ట్రాక్టర్ ఇసుక పంపుతుండగా ట్రాక్టర్ పట్టుకొని, పోలీస్ స్టేషన్కు తారలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.ఇసుక అక్రమార్కులపై ప్రభుత్వం కఠినంగా ఉందన్నారు.ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా ఇసుక అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

జేఈఈ మెయిన్ మొదటి సెషన్ పరీక్ష ఫలితాలలో వాగ్దేవి ప్రభంజనం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జనవరి 22వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు ఈ ఫలితాలలో రేవంత్ రెడ్డి 97.27 పర్సంటైల్. నవనీత్ గౌడ్ 90 పర్సంటైల్ సాధించారు వీరితోపాటు నవీన్, అశ్విని, రామ్ చరణ్, జునేత్, ఓంకార్, ఆర్తి , సురేష్ నాయక్ ,కస్తూరి, శివ, ప్రభాస్, గోవింద్ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్ కు ఎంపికైనారు. వీరిని బుధవారం కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతూ ఇంటర్‌తో పాటు జేఈఈ జాతీయస్థాయి పరీక్షల్లో కూడా రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇదేవిధంగా కష్టపడుతూ ఏప్రిల్ నెలలో జరిగే రెండవ విడతలో కూడా అత్యుత్తమ పర్సంటైల్ సాధించి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, షాకీర్, యాకూబ్, సందీప్, గోవింద రాజులు ,రామ్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా లాల్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

నవ తెలంగాణ- మిడ్జిల్

రాజకీయాలకతీతంగా గిరిజనలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 15వ తేదీన సేవలలు జయంతిని ఘనంగా నిర్వహించుకుందామని సేవాలాల్ సంఘం మండల అధ్యక్షులు జరుపుల శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సేవాలాల్ భవన్ యందు జరుపుకునే సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన గిరిజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మిడ్జిల్ మండలం లోని ఐదు గ్రామపంచాయతీలు 18 తండాలు నుండి ప్రభుత్వ ఉద్యోగస్తులు, వ్యాపార స్తులు బంజారా నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల సేవాలాల్ ఉత్సవ కమిటీ పూజారి ఆంజనేయులు మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ పవర్,బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, యువ నాయకుడు సీతారాం నాయక్, దోనూర్ మాజీ ఎంపీటీసీ మత్రు నాయక్, వేముల మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, పెద్దగుండ్ల తాండ మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, మాంగల్ గడ్డ తాండ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్, మసిగుండ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, పెదగుండ్ల తాండ మాజీ ఉపసర్పంచ్ తిరుపతి నాయక్ ,తమడకుంట తండ యువ నాయకుడు లక్ష్మణ్ నాయక్ ,గోపాల్ నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి..

- మేడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్



నవతెలంగాణ- నవాబ్ పేట

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ ,టీబీ నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ సూచనలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సి ఎఫ్ ఎక్రే క్యాంపు మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం 54 మందికి పరీక్షించి అందులో 13 మందికి కఫ్ పరీక్ష,నాట్ పరీక్ష 03 చేశామని టీబీ స్టిల్స్ రాజ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజెందర్ రెడ్డి,వైద్య సిబ్బంది శ్రీనివాసులు,భవాని సింగ్ ,శరభ లింగం హెల్త్ అసిస్టెంట్ స్థానిక ఏఎన్ఎం అలివేలు,రమాదేవి లక్ష్మి ,భాస్కర్ వాహబ్,శ్రీను,ఆశా, కార్యకర్తలు మంజుల,సమంత,అంజమ్మ,లక్ష్మీదేవి పోమాల్,ప్రజలు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి నియమించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రినీ నియమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న నేటి వరకూ విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తున్నాందన్నారు. వ్యవహారం విద్యాశాఖ మంత్రి లేనందువల్ల తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితులు పూర్తిగా నాశనం అవుతున్నాయన్నారు.విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి ందన్నారు.పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.దినివల్ల విద్యార్థులు కళాశాల యాజమాన్యాల ద్వారా అనేక రకాల ఇబ్బందులు ఎదురుకు ంటున్నారు. వెంటనే పెండింగ్ ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు.జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మారుతీ, జిల్లా నాయకులు చంద్రశేఖర్, బన్నీ,శివ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లు పరిశీలన

నవతెలంగాణ-హన్వాడ

మండలపరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో గురువారం తహసీల్దార్ కిష్ట్యానాయక్ పరిశీలించారు. మండలంలో పాయిలెట్ ప్రాజెక్ట్ క్రింద గ్రామాన్ని ఎంపిక చేశారు.ఇళ్ల లేని లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రతి ఇంటినీ సందర్శించి పరిశీలించారు.తహసీల్దార్ వెంట పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, శ్రీనివాసులు, జోగు వాసు, వేపురి మల్లేష్ ,కిష్టయ్య, శ్రీనివాసులు, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజులోనే ఎల్ఐసీ బీమా క్లెయిమ్



నవతెలంగాణ-గండీడ్

ఒక్కరోజు లోనేఎల్ఐసీ బీమా క్లైమ్ వివరాల్లోకి వెళ్తే మండలంలోని జానంపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కలాల్ విజయలక్ష్మి భర్త నారాయణ గౌడ్ ఎల్ఐసీ వికారాబాద్ బ్రాంచ్ నుంచి ఐదు లక్షల భీమా పొందారు. ప్రమాదవశాత్తు గుండెపోటుతో ఆమె మరణించారు.ఎల్ఐసీ ఏజెంట్ ఈశ్వరయ్య గౌడ్ సంస్థ నుంచి ఒక రోజులో డెత్ క్లైమ్ సెటిల్మెంట్ బుధవారం చేయించారు. క్లైమ్ డబ్బులునామినీ అయిన ఆమె భర్త నారాయణ గౌడ్ కు ఏజెంట్ ఈశ్వరయ్య గౌడ్ ద్వారా సకాలంలో అందచేశారు.బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఎల్ఐసీలో వినియోగదారులు పాలసీ కొనుగోలు చేయడము ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండామెచ్యూరిటీ,డెత్ క్లైమ్స్,సకాలములో చెల్లిస్తూ కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు.కార్యక్రమంలో ఏవో అనురాధ,సీనియర్ అసిస్టెంట్ శశాంక్,రాజుకుమార్,ఎల్ఐసీ ఏజెంట్ ఈశ్వరయ్య, స్వరూప పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఉద్యోగులకు తెలుగు భాష పై శిక్షణ

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఇండియా లో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బందికి తెలుగు భాషా పట్ల బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ప్రారంభ సభలో హిందీ మహాసభ హైదరాబాద్ కార్యదర్శి ఎస్ గైబు వల్లి, కన్వీనర్ శృతి కాంత్ భారతి, న్యాయ సలహాదార్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది జే వెంకట్రామి రెడ్డి, నర్సింహారెడ్డి, శిక్షణ అధ్యాయం ఈనుని బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ చీఫ్ జనరల్ మేనేజర్ వివేక్ నందు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది కి తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ పనిచేసిన వినియోగదారులందరూ తెలుగులోనే మాట్లాడతారు కాబట్టి సిబ్బందికి సులువుగా అర్థమయ్యే అవకాశముందన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రమిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో దోమల బెడద వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కావున దోమల నివారించాలని అదేవిధంగా సబ్సిడీ సిలిండర్ దరఖాస్తులను పరిష్కరించాలని, పట్టణంలోనే పెద్దగా పక్కా లోకల్ అండర్ గ్రౌండ్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న, ప్రసాదు, సామేలు, ప్రేమ రత్నం, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

వంగూరు దేవేంద్రమ్మకు ఘన నివాళి



నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల గ్రామ మాజీ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి మాతృమూర్తి మాతృమూర్తి వంగూరు దేవేంద్రమ్మ అకాల మరణం చెందారు.మృతురాలి భౌతికకాయానికి మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, వీపనగండ్ల గ్రామం మాజీ సర్పంచ్ పుట్ట గంగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ మండల నాయకులు రాంరెడ్డి, గ్రామ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి బత్తుల యాదయ్య యాదవ్, గోపి రాజు వెంకటరెడ్డి వివిధ పార్టీల పలువురు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మూడు నెలలుగా పట్టించుకోలే...

- యువకుల చొరవతో విద్యుత్ కనెక్షన్..

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలం అజ్జకోలు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి కరెంట్ కనెక్షన్లు గత మూడు నెలలుగా లేకపోవడంతో అంగన్వాడీ చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.బుధవారం గ్రామ యువకులు కావలి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం సభ్యులందరు కలిసి గత ఐదు రోజుల నుండి విద్యుత్ అధికారులతో మాట్లాడి బుధవారం అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ కనెక్షన్లు ఇప్పించారు.యువకులు చొరవ తీసుకొని విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసినందుకు చిన్నారుల తల్లిదండ్రులు అభినందించారు.

డీజిటల్ బోధనపై అవగాహన



నవ తెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో బయోసైన్స్ కాంప్లెక్స్ సబ్జెక్టు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ బోధన ద్వారా ఈ విధంగా బోధించాలన్నారు. జీవశాస్త్రం బొమ్మలు ఏ విధంగా వేయాలని. ఉపాధ్యా యులకు వివరించారు.కార్యక్రమంలో ఆర్పీలు శ్రీనివాసులు,రఘురాం, అక్బర్ బాషా ఉపాధ్యాయులు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అఖండ భజన

నవతెలంగాణ -పెబ్బేరు

పాలమూరు జిల్లా కేంద్రంలోని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఏర్పాటు చేసిన అఖండ భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భజన కార్యక్రమం ప్రత్యేకత ఇంటింటా భజనబిమన ఇంట్లో భజన కార్యక్రమం "100 వ వారం" పురస్కరించుకొని అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.జిల్లా నలుమూలల నుంచి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని శరణు ఘోషతో, భక్తి కీర్తనలతో పాలమూరులో అయ్యప్ప నామస్మరణం మారుమోగింది. కార్యక్రమంలో పెబ్బేరు అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు పాల్గొని రెండు గంటలపాటు భజన కార్యక్రమం చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి చేతుల మీదుగా పెబ్బేరు భజన బృందానికి సన్మానం, మెమొంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ దేశ్ పాండే గురు స్వామి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రారంభమైన "ఇంటింటా భజనబి మన ఇంట్లో భజన" కార్యక్రమం రాష్ట్ర నలుమూలల ప్రతి బుధవారం రోజు నిర్వహించడం ఎంతో శుభదాయకమని వారు తెలియజేశారు.అలాగే పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన కమిటీ సభ్యులకు అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాలమూరు జిల్లా అధ్యక్షులు సీమ నరేందర్, కమిటీ సభ్యులు రమేష్, సంతోష్, పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం సభ్యులు మేకల ఎల్లయ్య మేకల నాగరాజు, అల్వాల ప్రదీప్ కుమార్, నారాయణ(ఎలక్ట్రికల్),జి.బాలవర్ధన్, బత్తుల.అనిల్ కూమార్, కె.వినోద్, టి.రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అర్చకుడు రంగరాజన్ పై దాడి సరైనది కాదు

- రంగరాజన్ ను పరామర్శించిన అర్చకులు

నవతెలంగాణ- పెబ్బేరు



అర్చకుడు రంగరాజన్‌పై దాడి సరైనది కాదని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంతాచార్యులు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం జరిగినటువంటి చిలుకూరి బాలాజీ అర్చకుడు శ్రీ రంగ రాజన్ దాడిని నిరసిస్తూ బుధవారం చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ నీ ప్రత్యేకంగా చిలుకూరిలోని వారి నివాసం నందు కలిసి వారికి రాష్ట్ర ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ సారద్యంలో అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున కలిసి వారికి సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు, జిల్లా సలహాదారులు శ్రీహరి ఆచార్య, జిల్లా కోశాధికారి శ్రీధర్ జోషి, జిల్లా సభ్యులు జూరాల రవి, అర్చకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా మారుద్దాం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవ తెలంగాణ -వనపర్తి

రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా వనపర్తి జిల్లాను మారుద్దామని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను జిల్లా ప్రజలను బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. వనపర్తి జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ ఒక సందేశం పైన తన స్వహస్తంతో సంతకం చేసి లక్షల మంది విద్యార్థులకు పంపించారు. నిత్యం రోడ్డు ప్రమాదాల బారినపడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి, 2025 ను రోడ్డు భద్రతా మాసోత్సవంగా ప్రకటించాయి. జిల్లా పోలీస్ శాఖ, రోడ్డు రవాణా శాఖలు రోడ్డు భద్రతపై నెల రోజుల పాటు రోజుకో కార్యక్రమం చొప్పున ప్రజలకు రోడ్డు నియమాలు, భద్రత పై అవగాహన కల్పించారు. ఏ తల్లితండ్రులైన తమ పిల్లల పై మమకారంతో వారు చెప్పే మాటలు తల్లితండ్రులు వింటారు అని భావించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రోడ్డు భద్రత పై ఒక లేఖ తెలుగు, ఆంగ్లంలో రాసి తన సంతకంతో జిల్లాలోని అన్ని పాఠశాలలకు లక్షల మంది విద్యార్థులకు జిల్లా విద్యా శాఖ అధికారుల ద్వారా విద్యార్థులకు చేరవేశారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సైతం చొరవ తీసుకొని ప్రతి విద్యార్థికి కలెంక్టర్ రాసిన లేఖ అందజేయడమే కాకుండా పాఠశాలలో వారి చేత చదివించి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఇంటికి వెళ్లి తమ తల్లితండ్రులకు సురక్షిత ప్రయాణం, రోడ్డు భద్రత పై పట్టుబట్టి చెప్పాలని ఉపాధ్యాయులు విద్యార్థులను సూచించారు. జనవరి, 24న కలెక్టర్ రాసిన లేఖలు వనపర్తి జిల్లాలోని అన్ని పాఠశాలలకు చేరి విద్యార్థుల ద్వారా ప్రతిజ్ఞ చేయించడం పూర్తి అయ్యింది. జిల్లా ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తాము సురక్షితంగా ఉంటూ ఇతరులను సురక్షితంగా ఉంచాలనే జిల్లా కలెక్టర్ చేసిన మంచి ప్రయత్నం సఫలీకృతమై వనపర్తి జిల్లాలోని విద్యార్థుల తల్లితండ్రులు వారి పిల్లలు చెప్పిన మాటలు విని తూచ తప్పకుండా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా ఉండాలని ఆశిద్దామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలదే కీలకపాత్ర

- అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వనపర్తి

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర అని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వొద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు, ఏఆర్వోలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పీటీసీ ఎన్నికల కోసం 17 మంది ఆర్వోలు, ఎంపీటీసీ ఎన్నికల కోసం 53 మంది ఆర్వోలు, మరో 53 మంది ఏఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఆర్వోలది కీలకపాత్ర ఉంటుందన్నారు. ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినప్పుడు, సంబంధిత డాక్యుమెంట్లు, వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవో చూసు కోవాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థికి ప్రతిపాదిత వ్యక్తుల హాజరు, వారి వివరాలు, నామినేషన్ స్థానికత వివ రాలు, నామినేషన్ ఫీజు సక్రమంగా తనిఖీ చేయాలన్నారు .ఎట్టి పరిస్థితుల్లో క్లరికల్ పొరపాట్లు జరగకుండా చూసు కోవాలన్నారు. తప్పనిసరిగా, అభ్యర్థుల సమక్షంలోనే స్క్రూటినీని నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలన్నిటిని నామినేషన్ల ప్రక్రియలో తూచా తప్ప కుండా పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో కారణం లేకుండా నామినేషన్లను తిరస్కరించడానికి వీలు లేదన్నారు.నామినేషన్లను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను పేర్కొనాలని సూచించారు. గురువారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. శిక్షణకు వచ్చే వారందరూ సకాలంలో హాజరుకావాలన్నారు. లేనిపక్షంలో షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని చెప్పారు. జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి , ఏవో భాను ప్రకాష్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలతో చెలగాటామడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్



నవతెలంగాణ- మదనాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు.కొత్తకోట మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో కలిసి మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ కార్మికులకు ఉద్యోగస్తుల పాటగా మొదటి వారంలో అకౌంట్ లో వేతనాలు జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఫిబ్రవరి నెల గడుస్తున్నప్పటికీ జనవరి నెల వేతనాల మాటే గతి లేదని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరము అక్టోబర్ నెల నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని,ఒకపక్క అధికారులు వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతినెల వేతనాలకు గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బంది పడకూడదని రాష్ట్రముఖ్యమంత్రి జీపీ కార్మికులకు నేరుగా అకౌంట్లో డబ్బులు చెల్లిస్తామని చెప్పడంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు బుజ్జన్న ,గోపాల్, బాలరాజ్, పాల్గొన్నారు.

మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల,లక్ష్మి
- ఎంలసి హెచ్ ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభం





నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును ప్రభుత్వం వెంటనే నియమించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల, లక్ష్మి డిమాండ్ చేశారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం మొదటి రోజు రిలే దీక్షలను ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఉమా పూలమాల వేసి ప్రారంభించారు.ఈ దీక్షలకు మద్దతుగా సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి, సీనియర్ నాయకులు డి కురుమయ్య దీక్షలకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రేడియాలజిస్ట్ లేనందున గర్భిణీలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రైవేటుఆస్పత్రిలకు స్కానింగ్ చేయించుకోనే పరిస్థితి లేక కడుపులోనే శిశువులు మరణిస్తున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.అదే ప్రభుత్వాస్పత్రిలో రేడియాలజిస్ట్ డాక్టరిని నియమిస్తే హాస్పిటల్ పరిధిలో అనేక సమస్యలు లేవనెత్తుతున్నాయన్నారు. సమస్యలను అన్నిటిని పరిష్కరించాలన్నారు. చిల్డ్రన్స్ కి స్కానింగ్ చేసే పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు ఈ దీక్షలను జిల్లాలోని పార్టీలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు.కేవీపీఎస్, డీవైఎఫ్ఐ, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ మద్దతు తెలిపారు.రిలే దీక్షలకు మద్దతుగా కేవీపీఎస్ నాయకులు గంధం గట్టన్న, డి వై ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు గడ్డి గోపుల మహేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. రేడియాలజిస్టును నియమిస్తే మహిళలకు శిశువులకు అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ రిలే నిరసన దీక్షలో ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి, అధ్యక్షురాలు సాయిలీల, కవిత, రేణుక, రాణి, అలివేల, మంజుల, పార్వతి ,ఉమా పాల్గొన్నారు.

సెల్ ఫోన్ దొంగకు 6 నెలల జైలుశిక్ష

- డిఎస్పీ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -వనపర్తి

సెల్ ఫోను చోరీకి పాల్పడిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష పడిందని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు తెలిపారు. నిందితునికి జైలు శిక్ష పడిన నేపథ్యంలో డి.ఎస్.పి వెంకటేశ్వరరావు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.వనపర్తి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తెలుగు బొక్కలయ్య తండ్రి నరసింహ 45 సంవత్సరాల వయసున్న వ్యవసాయదారుడు గోపాల్పేట మండలం ఈదుల గ్రామానికి చెందిన వారన్నారు. 2014 ఆగస్టు ఒకటవ తేదీన వనపర్తికి వచ్చి రాత్రి 8:30 గంటలకు ఏదుల బస్సు మిస్ అవ్వడంతో బస్టాండ్ లో పడుకున్నాడన్నారు. మధ్యరాత్రి రెండు గంటల సమయంలో నిద్ర పట్టక తనకున్న ఒప్పో కంపెనీకి చెందిన ఫోన్ను చూస్తున్నాడని తెలిపారు. అదే సమయంలో నేరస్థుడు రాగుల మల్లేష్ బొక్కలయ్య ఫోన్ను అపహరించి అతని పక్కకు తోసి పరిగెత్తాడన్నారు. మల్లేష్ ది నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం పసుపుల గ్రామం అని తెలిపారు. ఫిర్యాదుదారుడుని తోయడంతో కిందపడి దెబ్బలు తగిలాయని, బొక్కలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆగస్టు ఒకటో తేదీన కేసు నమోదు చేశారమన్నారు.అప్పటి ఎస్సై జయన్న నేరస్తుడిని అరెస్టు చేసి చార్జీట్ దాఖలు చేయగా ప్రస్తుత ఎస్సై, బి.హరిప్రసాద్ ఆదేశానుసారం కోర్టు డ్యూటీ ఆఫీసర్ రాజశేఖర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత దేవి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయిందన్నారు. బుధవారం మొదటి అదనపు జఫ్సీమ్ కోర్టు న్యాయమూర్తి బి.శ్రీలత తీర్పును వెల్లడించారని డిఎస్పీ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కేసులో నేరస్థునికి ఆరు నెలల పది రోజులు జైలు శిక్షతోపాటు 100 రూపాయల జరిమానా విధించారని తెలిపారు. నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ను అభినందించి త్వరలో రివార్డు ఇవ్వనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ధని లోన్ యాప్ల ద్వారా రూ.,2 కోట్లు స్వాహ

- సైబర్ నేరస్తుల ముఠా కీలక నిందితుడి పట్టివేత
- రూ.4 లక్షల నగదు,6 సెల్ పోన్లు స్వాధీనం
- ప్రెస్‌మీట్‌లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



నవతెలంగాణ- వనపర్తి

ధని లోన్ యాప్ ల ద్వారా రూ రెండు కోట్లు కాజేసిన సైబర్ నేరస్తుల ముఠా కీలక నిందితుడిని పట్టుకుందామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం పొలికేపాడు గ్రామానికి చెందిన కావలి శివుడు ఏ శివ , భీమయ్య వయస్సు: 28 సంవత్సరాలు, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం సొంత బావమరిది పొలికిపాడు గ్రామస్తుడైన మండ్ల వెంకటేష్ తండ్రి శాంతయ్య, తన ఫోన్ నెంబర్ కు ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి నీకు దని లోన్ సర్వీసెస్లో లోన్ పొందేందుకు అర్హత సాధించారని చెప్పారన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ వివరాలు అన్నీ తీసుకుని లోనే మంజూరు అయిందని, లోన్ డబ్బులు మీ అకౌంట్ లోకి జమ కావాలంటే మీరు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్ మరియు ప్రాసెస్సింగ్ చార్జీలు ముందుగానే కట్టవలసి ఉంటుందని చెప్పారన్నారు. అది నిజమేనని నమ్మిన వెంకటేష్ లోన్ డబ్బులు వచ్చాక నీకు తిరిగి చెల్లిస్తానని చెప్పి, ఫిర్యాది అకౌంట్ నంబర్ నుంచి 29.11.2024 నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు విడతల వారీగా గుర్తు తెలియని వ్యక్తి పంపిన క్యూఆర్ కోడ్లకు ఫోన్ పే ద్వారా 5250/-,5000/-, 2250/-, 9435/- , 5000/-, 5200/-, : 32,135/ పంపిం చాడని తెలిపారు. అయినా నిందితులు ఇంకా డబ్బులు పంపమని అడగడంతో ఫిర్యాదు దారుడికి అనుమానం వచ్చి తెలిసిన వారి ద్వారా సైబర్ పోర్టల్ 1930 కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలిపారు. సైబర్ నేరస్తుల ద్వారా మోసపోయారని తెలియజేయగా గోపాలపేట పోలీస్‌స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేశారన్నారు. పోలీస్‌స్టేషన్లో క్రైమ్ నెంబర్ - 12/2025 318 (4) దీచీా, Sec 66 (D)IT Act% కేసు నమోదు చేశారన్నారు. ధని లోని యాప్ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు అయ్యాయని, ఈ ఫిర్యాదుల విచారణలో భాగంగా గోపాలపేట పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డిజిపి షికా గోయల్ ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్ బి రత్నం, వనపర్తి సీఐ కృష్ణయ్య , గోపాలపేట ఎస్సై నరేష్, సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది, జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేశారన్నారు. 20-1-2025 నాడు 55 మంది సైబర్ నేరస్తులను గుర్తించి 20.01.2025 నాడు A1. ముదావత్ నరేష్ నాయక్,కంద్యా నాయక్, 2,ముదావత్ వెంకటేష్ నాయక్, కంద్యా నాయక్, 3, ముదావత్ చందు నాయక్, భావు నాయక్ అనే ముగ్గురిని ఆరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని వివరించారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల గురించి పక్క సమాచారం తో 12.02.2025 నాడు సూర్తి తాండ లోని నిందితుడు కట్రావత్ వెంకటేష్ తండ్రి రెడ్యా నాయక్ పొలం దగ్గరకి వెళ్ళి, కాట్రవత్ వెంకటేష్ ని అదుపు లోకి తీసుకొని విచారించారని తెలిపారు.

అతను తాను చేసిన నేరం ఒప్పుకున్నాడన్నారు. తానతో పాటు తమ తండా, కనకపూర్ తండాలకు చెందిన వాళ్ళతో కలసి ఒక టీం గా ఏర్పడి కోలకతా, ఢిల్లీ, పాట్నా లలో ఉంటూ బీహార్ రాష్ట్రానికి చెందిన పంకజ్ కుమార్ యాదవ్, అంకిత్ యాదవ్ గురూజీ, రాహుల్ పాశ్వాన్, దీపక్ కుమార్, సునీల్ కుమార్, షంబూ, కార్తీక్, వివేక్ కుషవాహ వారి సహచరులు చెప్పినట్లుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదించినట్లు తెలిపారు. ఆ మొత్తం డబ్బులను విలాసవంతమైన జల్సాలకు వాడుకున్నాడని, కొంత మందికి అప్పుగా ఇచ్చాడని తేలిందని తెలిపారు.పట్టుకున్న నిందితుడు తాను సైబర్ నేరాలు చేసి కమీషన్ రూపంలో ఇప్పటి వరకు దాదాపు పది లక్షల రూపాయల నరకు సంపాదించాడన్నారు. అందులో నుంచి 4 లక్షల రూపాయలను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. మిగిలిన డబ్బులను తన స్వంత అవసరాలకు, ఇంటి అవసరాల కు ఖర్చు చేసినట్లుగా వెల్లడించాడని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, సైబర్ క్రైమ్ ఎస్సై,రవి ప్రకాష్,, ఫైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వేతన.. వేతనలు

- రెండు నెలల నుంచి జీతాలు లేవు
- పంచాయతీ కార్మికుల అవస్థలు
- పని ఎక్కువ కూలీ తక్కువ.

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారేమోనని నాటి నుంచి నేటి వరకు గ్రామాన్ని శుభ్రం చేయడం వారి బాధ్యత రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం జీతాలు పంపకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్టు పంచాయతీ కార్మికులు తెలిపారు. ప్రతి శుక్రవారం జరిగే పంచాయతీ సంతలో అనేకమంది వ్యాపారులు వచ్చి వెళుంటారు. క్రియ విక్రయాలు జరిపిన అనంతరం చెత్తాచెదారం వదిలిపోవడంతో దాని తొలగించడానికి శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు పని చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని కార్మికులు తెలిపారు. ప్రతిరోజు గ్రామ కార్యదర్శి గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం ఉన్నప్పటికీ దానిని తొలగించాలని గ్రామస్తులు తెలిపారు. రోజు రోజుకు ఒక వాడ చొప్పున శుభ్రం చేయించడంతో మేము అనేక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు తెలిపారు.బయట వ్యవసాయ కూలీ పరిశ్రమలకు పనిచేయటానికి వెళితే 500 రూపాయలు వస్తున్నాయన్నారు.పంచాయతీ కార్మికులుగా పనిచేస్తే రోజుకు 200 రూపాయలు వస్తున్నావని పెరిగిన ధరలకు గాను ఈ డబ్బులు సరిపోవటం లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రతి నెల జీతం చెల్లిస్తే జీవనము గడుస్తుంటారని వారన్నారు. ఇలా చేస్తే మేము పనులు మానుకుంటామన్నారు.



అక్రమ వలసదారుల పేరుతో..
భారత యువకులపై అమెరికా అమానుషం

• డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు



నవతెలంగాణ- తాడూర్

అక్రమ వలసదారులను ఏదేశ చట్టమైన అంగీకరించదు. కానీ వలస దారులను తిరిగి ఆయాదేశాలకు పంపే విధానం తీవ్ర అభ్యంతకరంగా ఉన్నది. భారత వలస దారులను సరుకులు సరఫరా చేసే యుద్ధ విమానాల్లో కుక్కి తీసుక రావడం అమానుషమైందని, దీన్ని ఖండిస్తున్నామని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో వలసదారులుగా ఉన్న భారతీయులను కాళ్ళ చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లగా పంపించడం ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ఎన్నికల సమయంలో భారతీయులకు అమెరికాలో అండగా ఉండాలంటే ట్రంప్‌ను గెలిపించాలని ప్రచారం చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయుల పట్ల ట్రంప్ వ్యవహారశీలిని ఖండించకపోవడం భారత ప్రజల కన్నా ట్రంప్ ముఖ్యమైన విధంగా ఉందన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయి. కానీ అమెరికా అధ్యక్షులు ట్రంప్ యుద్ధ నేరస్తుల్లగా వలస వాసుల పట్ల వ్యవహరించడం ఖండిస్తున్నాం. ప్రధాని మోదీ అనుసరించిన ఆర్థిక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్ల గత్యంతరం లేక భారతదేశ యువత వలస వెళ్తుంది. దీనికి ప్రధాన కారణం భారత నిరుద్యోగ రేటు రోజు రోజుకు పెరగటమేనని భారతీయ వలస దారులను గౌరవంగా తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు కె.సుల్తాన్, జి.కళ్యాణ్, ఎ.బద్రి, మద్దిలేటి, టీ.శివ, ఎన్.వినోద్, రాజు ఉన్నారు.

మండల స్థాయి క్విజ్ పోటీలు



నవతెలంగాణ - తెలకపల్లి

వండర్స్ థాట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ కాంపిటేషన్ విజేతలకు బుధవారం బహుమతులు ప్రధానం చేసినట్లు వండర్ వండర్స్ థాట్ యూత్ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఎంపీహెచ్ఎస్ గడ్డంపల్లి, ద్వితీయ బహుమతి ఎంజెపీటీబీహెచ్ఎస్ తెలకపల్లి గెలుపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు వెంకటస్వామి, ఏ.ప్రకాష్, శంకర్ రెడ్డి, శివకాశి, వండర్స్ థాట్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కండేయ లిస్ట్ కాలువ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బిజినపల్లి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన మార్కండేయ లిఫ్ట్ కాలువల పనులకు బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, హరీష్ రెడ్డిలు ప్రత్యేకపూజలు చేసి ప్రారంభించారు. మండలంలోని గంగారం, శాయిన్‌పల్లి, వసురాంతాండ, కీమ్యాతాండల శివారులోని మార్కండేయ లిస్ట్ కాలువల ద్వారా ఎర్రకుంట, ఊరచెరవులను నింపేందుకు కాలువ పనులు మొదలు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రతి ఎకరాకు నీరు అందించాలనే సంకల్పంతోనే ఎమ్మెల్యే అహర్నిషలు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, ప్రేమ్ లాల్ నాయక్, శివ, రాము, సైదులు, జంత్రునాయక్ తదితరులు ఉన్నారు.

పేదల పాలిట ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి

• కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండి.ఆరిఫ్.



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడుతున్న. జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని పేదల పాలిట ఆపద్బాంధవుడని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండి.ఆరిఫ్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన దార రాములమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందింది. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం కింద రూ.5వేలు, మండల ఉపాధ్యక్షులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ వంగ సంతోష్ రెడ్డి రూ.5వేలు మొత్తం రూ.10వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంతం యాదయ్య, ప్రేమయ్య, ధార దాసు, ప్రసన్న, సుధాకర్, జంగయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

• మాజీ సర్పంచి అవంతి శంకర్



నవతెలంగాణ-బిజినేపల్లి

ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సర్పంచ్ అవంతి శంకర్ విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. మండలంలోని సాయినిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబూదుల సతీష్ సాగర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఉన్నత, యూపీఎస్ పాఠశాలలకు, తాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ 360 బ్యాగులను బుధవారం మాజీ సర్పంచ్ అవంతి శంకర్ పంపిణీ చేసి మాట్లాడారు. సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దబూల సతీష్ మా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం మాకు ఎంతో సంతోషమని, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు శివ, రాము, బి.కురుమయ్య, లక్ష్మీనారాయణ, బి.సూరి, శంకర్, రాగ నిరంజన్, రాముడు, నాగరాజు, రాము, యాది, పాండు, జంతు తదితరులు పాల్గొన్నారు.

రాములు యాదవ్ భౌతిక ఖాయానికి నివాళి



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామానికి చెందిన పాశమోని రాములు యాదవ్ (రిటైర్డ్ టీచర్) అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి పార్థీవదేహానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

3

నాగర్‌కర్నూల్

గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

పూలే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ -తాడూరు

తాడూరు మండలం గుంతకోడూరు, అల్లాపూర్, నెల్లికుదురు గ్రామాలలో కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణక కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకోడూరులో ఎస్సీ రిజర్వేషన్ కేటాయిం చాలని గ్రామ దళితులు ప్రభుత్వాన్ని కోరారు. నేటికీ గ్రామాలలో కులం ఇస్తా అంటరానితనం కనపడని రూపంలో ఇప్ప టికీ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 10ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న రుణాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూలే అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. పూలే, అంబేడ్కర్ వంటి మహనీయుల ఆశయాలను మార్గదర్శిగా ఉందని కేవీపీఎస్ క్యాలెండర్ ముద్రించబడుతుందన్నారు. మహనీయుల చిత్రపటాలు వారి విలువైన నినాదాలతో నేటితరం స్ఫూర్తి పొందేవిధంగా క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు బాల వెంకటయ్య, అంతటి శివ, అంతటి మల్లేష్, అంతటి పరశురాములు, అంతటి నరసింహ, అంతటి రాజు, అంతటి జానీ, అంతటి ప్రశాంత్ పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ

• కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు కసిరెడ్డి, రాజేష్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్ల నిర్మాణంతో మహర్దశ రానుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం నుంచి కంటోన్‌పల్లి గ్రామానికి రూ.4.5కోట్లతో, రాచూర్ గ్రామానికి రూ.5.2కోట్లతో, పోతేపల్లి-లింగారెడ్డిపల్లి-జూపల్లి గ్రామం వరకు రూ.10.8కోట్లతో, తిమ్మినోపల్లి గ్రామానికి రూ.2.20 బీటీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలకు రాకపోకలు సులువు అవుతాయన్నారు. బీటీ రోడ్డు ఏర్పాటుతో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని, భూముల ధరలు పెరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మట్టి రోడ్లతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు బీటీ రోడ్ల ఏర్పాటుతో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఏర్పడుతుందన్నారు. గ్రామానికి ప్రయాణ సౌకర్యం మెరుగ్గా ఉన్నప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం గ్రామీణ రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తుందన్నారు. మొదటి విడతలో దాదాపు నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. మిగిలిన వాటిని భవిష్యత్తులో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, జంగయ్య యాదవ్, వెంకటయ్య గౌడ్, అలీ, వెంకటయ్య యాదవ్, ఎర్ర శీను, రషీద్, హమీద్, శ్రీనివాస్ యాదవ్, హరి కిషన్, గన్నెల శ్రీనివాస్, డైరెక్టర్ కృష్ణ, మాజీ సర్పంచ్ రామకృష్ణ, నారాయణ, పుల్లయ్య, రమేష్, పురుషోత్తం, వెంకటేష్, కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బిజినేపల్లి : సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో షెడ్యూల్ తెగల తండాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊడుగుల కుంట తాండ నుంచి మంగనూర్ వరకు షెడ్యూల్ తెగల ఎస్ఎఫ్ నిధులు రూ.3.73 కోట్లతో బీటీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు అమృత రెడ్డి, తిరుపతయ్య, కాంట్రావత్ చందులాల్, పాండు నాయక్, హరీశ్వర్ రెడ్డి, చంద్రగౌడ్, మాన్యనాయక్, రాంచందర్, మోహన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, లపీరు, నగేష్, కత్తె ఈశ్వర్, వాల్యనాయక్, గోవింద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పూల్యా నాయక్, కృష్ణానాయక్, వెంకటస్వామి, సైదులు, లక్ష్మయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముక్తార్, తిరుపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి. నజీర్, వాళ్లే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని పలు తండాలకు వెళ్లే బీటీ రోడ్లకు ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు కలిసి శంకుస్థాపనలు చేశారు. గుమ్మకొండ గ్రామ పరిధిలో బూడియా తాండకు రూ.76.50లక్షలు, లక్ష్మీనాయక్ తండా నుంచి తువ్వబండ తండాకు అలాగే గొరిట తండా వరకు రూ.76.50 లక్షలు, అలాగే సౌమ్య తాండ నుంచి ఎర్రబిక్య తండా వరకు రూ.70 లక్షలు, అలాగే పుల్లగిరి రోడ్డు నుంచి బోరుగడ్డ తండా వరకు రూ.43.50 లక్షలు, అలాగే చిన్నాగుల తండాకు రూ.42.50లక్షల నిధులు మంజూరు కాగా బుధవారం ఎమ్మెల్యే ప్రతి తండాకు వెళ్లి శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు వివేక్ రెడ్డి, నాగసాయిలు, ఉస్మాన్, శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ముబారక్, రజాక్, మదవులు దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.





విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలి

• కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి



నవతెలంగాణ-ఉప్పునుంతల

బాలికల విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న బోధనావిధానాన్ని, మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీల యొక్క లక్ష్యం అని చెప్పారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటిస్తూ, రానున్న ఇంటర్, పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా సిద్ధం కావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉత్సాహంతో ముందుకెళ్లా లని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సగర శంఖారావాన్ని జయప్రదం చేయండి

• మండల అధ్యక్షులు కొమ్ముల కేశవులు



నవతెలంగాణ - తెలకపల్లి

ఈనెల 16న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ గ్రౌండ్‌లో నిర్వహించే సగర శంఖారావం మహాసభను జయప్రదం చేయాలని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొమ్ముల కేశవులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సగర శంఖారావం గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగరులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కి మార్చాలని, సగర ఫెడరేషన్ కార్పొరేషన్‌గా మార్చి నిధులు కేటాయిస్తూ పాలకమండలని ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అత్యధిక సీట్లు ఇవ్వాలన్నారు. అధిక సంఖ్యలో సగర శంఖారావం సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సగర సంగం గ్రామ అధ్యక్షులు మల్లయ్య, సభ్యులు కే.కేశవులు, తిరుపతయ్య, కాంతయ్య, నిరంజన్, ప్రసాద్, నవీన్, బన్నీ, బాలయ్య, చిన్నరాములు పాల్గొన్నారు.

ప్రారంభమైన బీరప్ప, ఎల్లమ్మ పండుగలు

నవతెలంగాణ - తెలకపల్లి

కురుమ యాదవుల ఆరాధ్య దైవం బీరప్ప, ఎల్లమ్మ పండుగలు బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి తమ ఆచార, సాంప్రదాయ పద్ధతులతో గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి గ్రామంలోని బీరప్ప, ఎల్లమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ యాదవులు మాట్లాడుతూ మా పూర్వీకుల ఆచార సంప్రదాయాల ప్రకారం ప్రతి ఒక్కరికి కులదైవం ఉంటుందని ఆయా కాలాలలో మా కుల సంప్రదాయాల ప్రకారం బీరప్ప ఎల్లమ్మలను పూజించడం ద్వారా మా కులాలకు, గ్రామానికి, బంధుమిత్రులకు మేలు జరుగుతుందని అన్నారు.

పదిలో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

• జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

• విడుదలైన నిధులను అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలి





నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తూ, జిల్లాలో రానున్న పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని చంద్రకల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనకి చేశారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలల గణిత, సైన్స్, సోషల్ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విడుదల చేసిన స్కూల్ గ్రౌండ్స్, స్కూల్ కాంప్లెక్స్ గ్రాండ్స్, ఎమ్మార్సీ గ్రాండ్స్ నిధులను ఆయా పాఠశాలల్లో అవసరమైన అభివృద్ధి వనరుల వినియోగానికి వీలుగా అవసరాలకు అనుగుణంగా ఖర్చుచేసి వెంటనే నిధులను ఖర్చు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైన ఉంటుందని, రానున్న పదో తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య, పెద్దకొత్తపల్లి, విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని సీపీఎస్, జీపీఎస్, జడ్పీహెచ్ఎస్ కోడేరు పాఠశాలలను జిల్లా విద్యా శాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తర్వాత జడ్పీ హెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పదో తరగతికి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. బయోసైన్స్, హిందీ, తెలుగు సబ్జెక్ట్‌కి సంబంధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ శర్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల గెజిటెడ్ హెడ్మాస్టర్ సుధారాణి, జిల్లా సెక్టోరియల్ అధికారి బి.వెంకటయ్య, ఐఈఆర్‌పీ చంద్ర శేఖర్, సీఆర్పీ విజయ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా 1104 యూనియన్ ప్లాటినం వేడుకలు



నవతెలంగాణ-వెల్దండ

114 ఎలక్ట్రిసిటీ కార్మికుల యూనియన్ ఆవిర్భావ 75 వసంతాల ప్లాటినం జూబ్లీ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ స్టేషన్ వద్ద సెక్షన్ లీడర్ బంగారి యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంఘం 75 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషదాయకం అన్నారు. ఇన్నేళ్లుగా కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మికుల ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తిరుపతయ్య, సబ్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, 1104 యూనియన్ అధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, కార్యదర్శి కళ్యాణ్, యూనియన్ నాయకులు దయాకర్, నాగేంద్ర, పురుషోత్తం, మాధవరు, లష్కర్, లాల్‌సింగ్, రామకృష్ణ, శ్రీనివాసులు, కృష్ణ, గిరి తదితరున్నారు.

బిజినేపల్లి : ట్రేడ్ మార్క్‌గా విద్యుత్ రంగంలో నిలుస్తున్న ఏకైక సంఘం 1104 ట్రేడ్ యూనియన్ అని పలువురు విద్యుత్ ఉద్యోగులు కొనియాడారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ట్రేడ్ యూనియన్ 75 వసంతాల సంబరాలు బిజినపల్లి సెక్షన్ ఆఫీస్ ముందు బుధవారం నిర్వహించారు. యూనియన్ నాయకులు కార్మికులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి రాకేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ శ్రీకాంత్, యూనియన్ నాయకులు మంగి విల్సన్, కొంకలి లోకేష్, బిసం శ్రీనివాసులు, నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



జాతి ఉద్ధారకుడు సంత్ సేవాలాల్ మహారాజ్



నవతెలంగాణ -బిజినేపల్లి

సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త అని బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు సేవాలాల్ మహారాజ్ అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. గంగారం పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గంగనమోని కిరణ్ మాట్లాడుతూ భారతదేశంలో సుమారు 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ఏటా సేవాలాల్ జయంతిని నిర్వస్తున్నారన్నారు. సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించాడన్నారు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన వ్యక్తిగా కొనియాడారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారని చెప్పారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతు బలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడన్నారు. తన జాతి వారిని బ్రిటిష్ వారి నుంచి, ముస్లిం రాజ్యాల నుంచి కాపాడిన ఘనుడు. అందుకే నేడు బంజారా జాతి ఆయనను ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువుగా కొలుచుకుంటున్నారన్నారు. పెద్ద తాండ మాజీ సర్పంచ్ మంగ్లీ, మాజీ ఎంపీటీసీ లక్ష్మి గోపి నాయక్, హాలియా నాయక్, రాము నాయక్, రెడ్యానాయక్, బద్యనాయకు, పాండు నాయక్, మన్య నాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, బిజినపల్లి నరేందర్ గౌడ్, పర్వతాలు యాదవ్, మంగనూరు సత్యం, వంక వెంకటయ్య, గడ్డపార శివ తదితరులు ఉన్నారు.

దాతలకు ఘన సన్మానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే శ్రీ బూలీల సమేతంగా కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని పలువురు వారికి తోచిన విధంగా విరాళాలిచ్చిన రథానికి రేకుల షెడ్యూల్ ఏర్పాటు చేసిన వెంకటేశ్వర్ల దంపతులకు, కిరీటాన్ని, హుండీని వితరణ చేసిన మూడవ శేఖర్ దంపతులకు, మకర తోరణం ఏర్పాటుచేసిన పిల్లి చంద్రశేఖర్, సౌండ్ బాక్సులు వితరణ చేసిన వన్నోజు భాస్కర్ పిల్లి రాఘవేందర్ దంపతులకు, ఆలయ గుడికి పెయింటింగ్ వేయించిన రాజు దంపతులకు, ఉయ్యాల చేయించిన గుజ్జారి కల్పన కృష్ణంరాజులకు, రథానికి రంగులు వేయించిన కాటమొని శివ దంపతులకు, లైట్లను ఏర్పాటు చేసిన ఎమ్మాన్ బెట్ల కురుమయ్య, కోడేరు శ్రీను, వన్నోజు జయప్రకాష్, అసమోని కృష్ణయ్య దేవాలయంలోని రూమ్ నిర్మాణానికి సహకరిస్తున్న ఉన్నోజు సుధాకర్, పిల్లి శేఖర్ దంపతులకు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లకు నాయని కృష్ణయ్య దంపతులకు, వడ్డేమోని వెంకటేష్, ఎత్తం వెంకటయ్య, వన్నోజు ప్రశాంత్, చాకలి రాములు, అలాగే దేవాలయానికి ఎనిమి లెటర్ బ్యాటరీని సమకూర్చిన మాజీ సర్పంచ్ గడ్డం వెంకటేశ్వరమ్మ బాలస్వామి దంపతులకు గ్రామ సర్పంచ్ వన్నోజు సత్యం, ఆలయ కమిటీ సభ్యులు పూరి సుధాకర్, పుట్ట ఆంజనేయులు, బొల్లె విష్ణు తదితరులు దాతలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. దాతలకు శ్రీ బూలీల సమేత వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారు అన్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం జాతరకు బ్రహ్మోత్సవాలకు దాతలు సహకరించాలని వారు కోరారు.

నిశాంత్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



తిమ్మాజిపేట : మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. గత వారం రోజుల క్రితం అతని కుమార్తె గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చుకుళ్ల రాజేష్ రెడ్డి బుధవారం మండల కేంద్రంలో ఉన్న ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజు, ముబారక్, భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కొట్టేపు వెంకటయ్య, బైరపాగరాజు, సహదేవ్ తదితరులు వున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మున్సిపల్ కార్యాలయానికి బదిలీపై విచ్చేసిన కమిషనర్ భోగేశ్వర్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా భాజపా జిల్లా అధ్యక్షులు పోషల్ వినోద్ కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పట్టణంలోని 5వ వార్డుకు చెందిన ఆర్టీసీ కాలనీ దగ్గర పగిలిన పెద్ద పైప్‌లైన్ లీకేజీను సరిచేయించి వృధాగా పోతున్న నీటిని ఆపాలని, టీచర్స్ కాలనీ, శ్రీనివాస కాలని, సాయి విజయ కాలనీలను సందర్శించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరుచుటకు తగు అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. కమిషనర్ స్పందించి ఎక్కడెక్కడ లీకేజీ ఉందో పైప్ లైన్లు డ్యామేజ్ ఉన్నచో వెంటనే సరి చేస్తామని అన్నారు.

సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ రాజకీయం గాను, కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప వేరేరకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కావున ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

ఎన్‌సీడీ క్లినిక్‌ను ప్రారంభం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నందు ఏర్పాటు చేసిన ఎన్‌సీడీ క్లీనిక్‌ను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్లీనిక్‌లోని రోగులతో మాట్లాడుతూ క్లినిక్‌లో వారికి అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు సకాలంలో సేవలు, మందులు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలోని ప్రజలు ఎన్‌సీడీ క్లీనిక్‌లో అందించే ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ 30ఏళ్ల పైబడిన వారు తప్పకుండ బీపీ, షుగర్ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డా. రాంకిషన్, ప్రిన్సిపాల్, డా. మల్లి కార్జున్, సూపరింటెండెంట్, డా. జయ చంద్రమోహన్, ఆర్ఎంఓ, ఏఎంసీ చైర్మన్ శివారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఏఎస్ఐ ఎండీ.మసూద్



నవతెలంగాణ - మరికల్

మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూర్ ఎక్స్ రోడ్ 167వ ప్రధాన జాతీయ రహదారిపై ఏఎస్ఐ ఎండీ.మసూద్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏఎస్ఐ, తెలిపారు.

వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

- సీజీఎంవీ ప్రభాకర్



నవతెలంగాణ - నారాయణపేట

రానున్న వేసవి కాలం కావటంతో స్థానిక టీజీఎస్ పీడీసీఎల్ నారాయణ పేట జిల్లా పర్యవేక్షణ అధికారి వి.ప్రభాకర్ నేతృత్వంలో స్థానిక ఎస్ఈ కార్యాలయంలో బుధవారం జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీజీఎం ప్రభాకర్ సూచించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా వేసవిలో పేరిగే విద్యుత్ వాడకం తట్టుకునే విధంగా అదనంగా స్థానిక ఎస్ఈ సంజీవరెడ్డి పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ కోసం రూ.4కోట్లు, 11కేవి లైన్ నిర్మాణం కోసం రూ.80లక్షలు, 33 కేవి లైన్ ఏర్పాటు కోసం రూ.30లక్షలు, నూతన డీటీఆర్ ఏర్పాటుకు రూ.4.5లక్షలు ప్రణాళికలు రూపొందించారు. సమావేశంలో ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేసేలా వనరులు సమకూర్చు కోవాలని సీజీఎం ప్రభాకర్ సూచించారు. 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాల పనితీరును పర్యవేక్షించటం, నియంత్రీకల ఓవర్ లోడ్ లేకుండా నూతన నియంత్రీకలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 11కేవి విద్యుత్ తీగల అధిక లోడ్ లేకుండా మరియు విద్యుత్ నియంత్రీకలు అవసరమైన చోట మార్చుటకు ప్రణాళిక సిద్దం చేయాలని సూచించారు. వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని అధికారులకు వి.ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఈ సంజీవరెడ్డి, ఎం.ఎస్‌పీ డీఈ శ్రీనివాస్, డీఈటీ జీతేందర్, ఆపరేషన్ డీఈ నర్సింహ రావు, ఏడీఈ, ఏఈ, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

నేడు సయ్యద్ ఖాజా జిందా షా వలి దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని సయ్యద్ ఖాజా జిందా షా వలి దర్గా ఉత్స వాలు గురువారం గంధోత్సవంతో ప్రారంభమవుతాయని నిర్వాహకులు బుధ వారం తెలిపారు. 14 శుక్రవారం దీపారాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దర్గా ముజఫర్ కమిటీ కార్య నిర్వాహకులు మహమ్మద్ శంషుద్దీన్, మహమ్మద్ ఇలియాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిందా షావలి దర్గా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ పరీదు, సాదిక్ ఉన్నారు.

మీసేవా కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఈ-డిస్టిక్ మేనేజర్ విజయకుమార్, మరికల్ మండల 4 మీసేవ కేంద్రాలను ఆకస్మికతనికి నిర్వహించారు. ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన నూతన ఆహార భద్రత కార్డు దరఖాస్తు ఫామ్స్ మీసేవ కేంద్రం నిర్వాహకులకు తగిన సూచనలు తెలిపారు. మీసేవ నిర్వాహకులు అడిగిన పలు సందేశాలు సమాధానాలు తెలిపారు. విజయకుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన, గ్రామ సభ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు మీసేవ కేంద్రాలలో దరఖాస్తు సమర్పించిన వారు మల్లె దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. రేషన్ కార్డ్ లబ్దిదారులు మళ్లీ దరఖాస్తు చేయాలనే నిర్ణయం లబ్దిదారులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ టీఎస్ టీఎస్ డీఎం రామ్మోహన్, మీసేవ నిర్వాహకులు భీమరాజు, శ్రీనివాస్, అంజనేయులు, శేఖర్ మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

జీపీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవతెలంగాణ - నారాయణపేట

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు, స్టేజ్-1, 2 సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో బుధవారం మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగ గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి ప్రతిరోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, అదనపు కలెక్టర్ బెన్ షాలం, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ కార్డు లింకును ఎత్తివేయాలి

- ఏఐపీకేఎంఎస్ డిమాండ్



నవతెలంగాణ - నారాయణపేట

భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ ఏడాదికి రూ.12వేలు తక్షణమే ఇవ్వాలని ఏఐపీకేఎంఎస్ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో మండల కమిటీ మండల అధ్యక్షులు హాజీ, కార్యదర్శి సాయిలు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవనంలో ఏఐపీకేఎంఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నారాయణపేట డివిజన్ కార్యదర్శి కే.కాశీనాథ్, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామీ అమల్లో భాగంగా గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తించాలని, గ్రామసభలో అర్హులైన పేర్లు లేనందున వారు ఆందోళన చేశారు. పలు గ్రామాల్లో గ్రామ సభలను అడ్డుకోవడం జరిగిందని, ఉపాధి పథకంలో కనీసం పనిచేసిన వారిని ఎంపిక చేసి లిస్టులను ప్రదర్శించారు. కుటుంబ సమగ్ర ఆధారంగా తీసుకుంటామని మరోవైపు ఉపాధి కార్డ్ లింకును చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలు గ్రామాల వారీగా ఇప్పటికే పనులు దొరకక చాలా మంది వలస వెళ్లారు.

పొట్ట చేతపట్టుకొని ముంబాయి, హైదరాబాద్, పూనా, బెంగుళూర్ లాంటి పట్టణాలకు ఉపాధికై వెళ్తున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం ఇవ్వడం కాకుండా ఒకే విడతలో అన్ని గ్రామాల్లో కూలీలకు అందించాలన్నారు.

2025 కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పనులకు కూలీలకు ఇలాంటి ప్రత్యేక నిధులు కేటాయించక పోగా తగ్గించి, నిర్వీర్యం చేస్తున్నది. పనిచేసిన కూలీలకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను పెండింగులో ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలన్నారు కోరారు. కార్యక్రమంలో ఏఐపీకే ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, మండల అధ్యక్షులు హాజీ మలంగ్, కార్యదర్శి సాయిలు, ఆంజనేయులు, వెంకటయ్య, ఇస్మాయిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధమైన 1962 వాహన సిబ్బంది



నవతెలంగాణ - నారాయణపేట

నిలిచిపోనున్న 1962 పశు సంచార వాహన సేవలు కొన్ని నెలలుగా వేతనాలు అందక 1962 సిబ్బంది. దినదిన గండంగా కుటుంబ పోషణ 1962 సిబ్బందిపై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం. జిల్లాలో మూగజీవాల సేవలో ముందుంటారు. కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగ జీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. ప్రజా ప్రభుత్వం లోనైనా తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశే మిగిలింది. ఇక చేసేది ఏమీ లేక సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాల సేవలు నిలిచిపోనున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గానికీ ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలు అందిస్తున్నాయి. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారా మెడిక్, సహాయకులు, డ్రైవర్‌లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టు మిట్టాడుతున్నారు.క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుంచి అభినందనలు తప్ప ప్రభుత్వం నుంచి నిధులు అందక సిబ్బందికి వేతనాలు అండడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి 1962 మూగ జీవాల సేవలను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలో మెరుపు సమ్మెకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని లేదంటే సమ్మెకు దిగుతామని ఉద్యోగులు బుధవారం హెచ్చరించారు.

సమత మూర్తి సంతు రవిదాస్ మహారాజ్

నవతెలంగాణ-ధన్వాడ

భారతదేశ చరిత్ర గతిని మార్చిన గొప్ప సామాజిక సాంస్కృతిక రాజకీయ విప్లవకారులలో ఒకరు సంతు రవిదాస్ మహారాజ్ ఇతను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో వారణాసి జిల్లాలో గోవర్ధనపురి గ్రామంలో గంగ నది ఒడ్డున ఫిబ్రవరి 12న 1400లో సంతోష్ దాస్, కల్సిదేవిలకి జన్మించాడు. సంతు రవిదాస్ మహారాజ్ జనన తేదీ పట్ల కొన్ని అనుమానాలు ఉన్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా రవిదాస్ భక్తులైన అనుచరులు ఫిబ్రవరి 12న జన్మదినంగా జరుపుకోవడం గమనార్హం. రవిదాస్‌కి 12వ ఏటా లోనదేవితో వివాహం జరిగింది. వీరికి విజయ్ దాస్ అనే కుమారుడు ఉన్నాడు. ఆనాటి నుంచి నేటి వరకు భారతదేశ చరిత్రలో మనువాదానికి మాదిగల మానవత వాదానికి మధ్య నిరంతరం భావజాల సంఘర్షణ యుద్ధం జరుగుతూనే ఉంది. బానిసత్వాన్ని సమర్థించే మనువాదానికి స్వేచ్ఛ సమానత్వం సోదరుభావం కోరుకునే మాదిగ వాదానికి మధ్య సామరస్యం కురదరు.భారతదేశంలో పుట్టిన బౌద్ధాన్ని హింసాత్మక పద్ధతుల ద్వారా సర్వనాశనం చేసి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకి మనువాదులు ప్రాణం పోస్తే, ఈ అసమానతలను రూపుమాపడానికి జీవనదిల ప్రవహిస్తున్న మనువాదానికి అడ్డుకట్ట వేయడానికి గంగా నది ఒడ్డున చెప్పులు కుట్టే చమర్(మాదిగ) కులంలో పుట్టిన గొప్ప సామాజిక సాంస్కృతిక విముక్తి ఉద్యమ నిర్మాతనే సంతు రవిదాస్. మనువాదానికి అడ్డు అదుపు లేకుండా వ్యాపిస్తున్న చోట కుల, మతాలు లేవు మనుషులందరూ సమానమనే సిద్ధాంతంతో ఒక చమర్(మాదిగ) వ్యక్తి బోధనలు చేయడం మహా విప్లవమే. రవిదాస్ కంటే ముందు ఎందరో సంఘసంస్కర్తలు పనిచేసినప్పటికీ అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన రవిదాస్ తీసుకొచ్చిన సిద్ధాంతం విప్లవాత్మకమైనదిగా చెప్పవచ్చు ఎందుకంటే కుల వ్యవస్థ వల్ల ఈ సమాజంలో అత్యధికంగా బాధింపబడుతున్న ఆ సమాజం నుండే ఒక గొప్ప యోధుడు పుట్టడం మామూలు విప్లవంగా భావించకూడదు. బుద్ధుడు చెప్పిన విలువలకి సరి సమానంగా ఉంటాయి సంతు రవిదాస్ బోధనలు. బుద్ధుడు ఆనాడు తన బోధనలతో ఎందరో రాజులను మెప్పించి బుద్ధిజం తీసుకునేలా జ్ఞానబోధ చేస్తే సంతు రవిదాస్ కూడా తన కీర్తనల ద్వారా ఎందరో రాజులని తన మార్గంలో నడిచేలా నూతన సమాధర్మన్ని తీసుకొచ్చాడు. అస్పృశులు జ్ఞానార్జన, జ్ఞాన బోధ చేయడం తప్పని చెప్తుంటే వాటికి వ్యతిరేకంగా మనుషుల మధ్య ప్రేమ, కరుణ, మానవత్వం, సమానత్వం, స్వేచ్ఛ, సోదర భావాలు ఉండడమే నిజమైన జ్ఞానమని సంతు రవిదాస్ చెప్పడం ఆనాటి మనువాద బ్రాహ్మణులకి మింగుడు పడక నాడు కాశీని పాలిస్తున్న రాజా నరేష్ జీకి బ్రాహ్మణులు ఫిర్యాదు చేయడం వల్ల రాజా ధర్మం ప్రకారం సంతు రవిదాస్‌ని శిక్షించమని రాజు ను ఆజ్ఞాపిస్తారు కానీ సంతు రవిదాస్ తన జ్ఞాన బోధనలతో ఆ రాజుకి జ్ఞానోదయం చేసి తనకి అనుకూలంగా వశరచుకుంటాడు ఇలా ఎందరో రాజులని మెప్పించి సంతు రవిదాస్ బ్రాహ్మణులకు ముచ్చమటలు పట్టించాడు. అంతేకాకుండా తనకు నచ్చిన మార్గంలో వెళ్తూ తన బోధనలు చెప్పుకునేలా ఎందరో రాజుల ద్వారా సంతు రవిదాస్ అవకాశాల్ని సృష్టించుకున్నాడు. మీరాబాయి, రాణి ఝూలా, రాజా పిపా, రాజా సికందర్‌లోధి, గురునానక్, రాజా బహదూర్ షా, రాణి రతన్ కున్వర్, రాజానగర్ మాల్, పండిట్ శారదా రామ్, రాజా చందర్ పర్తాప్, బీబీ భన్మతి, పండిట్ గంగా రామ్, రామ్‌లాల్, రాజా బైన్ సింగ్, రాణా సంగ, రాజా చంద్రహంస్, గురు కబీర్, గురు తర్లోచన్, గురు సాధన సెహన్ ప్రముఖ ఎందరో రాజులు రాణులు సంత్ రావిదాస్ బోధనలకి ప్రభావితులయ్యి శిష్యులుగా ఉన్నారు. తొలిసారి సంతు రవిదాస్ ఉత్తర భారతాన్ని సందర్శించినప్పుడు కబీరు, త్రిలోచన్, ధన్నాజీలు రవిదాసుతో కలిసి పర్యటించారు. హైదరాబాద్ ప్రాంతాన్ని రవిదాస్ సందర్శించినప్పుడు వారి తత్వాన్ని చమర్(మాదిగలు) స్వీకరించారు. నేటికీ హైదరాబాదులో లక్షల మంది అనుచరులు రవిదాస్‌కి ఉన్నారు. రవిదాస్ తను పుట్టిన కులాన్ని గొప్పగా భావిస్తూ తన తత్వంతో అనేకమంది రాజులను మెప్పిస్తూ మాదిగలని గొప్పవారిగా వారితో కూడా భావించేలా తన ప్రభావాన్ని చూపించగలిగాడు.

నేడు సంతు రవిదాస్ గురు రవిదాస్ మహారాజ్‌గా, జగత్ గురు రవిదాస్‌గా అనేక బిరుదులతో కీర్తించబడుతూ భారదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సంతు రవిదాస్ మందిరాలు ఉన్నాయి. ఇక అత్యంత ముఖ్య విషయం రవిదాస్ భావాల నుండి పుట్టిన వాడు సంతు కబీర్, కబీర్ భావాల నుండి పుట్టినవాడు శివాజీ, శివాజీ పోరాట స్ఫూర్తి నుంచి ఉద్భవించిన వారు జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ కాన్షీరాంలు.

కాన్షీరాం తను బహుజన సమాజ్ పార్టీ ని పెట్టడానికంటే ముందు దాదాపు 15 ఏళ్లపాటు చేసిన సామాజిక సాంస్కృతిక ఉద్యమంలో భాగంగా పూలే అంబేడ్కర్ సాహు మహారాజ్ సిద్ధాంతానికి సంతు రవిదాస్ బోధనలని జోడించి ఉత్తరప్రదేశ్ కేంద్రంగా ఉత్తర భారత మొత్తంలో ఎన్నో రాజకీయ విజయాలు సాధించడానికి కాన్షీరాంకి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపిన వాడు సంతు రవిదాస్. సంతు రవిదాస్ ప్రభావం నేటికీ ఎంత గొప్పగా ఉన్నదంటే 2022 సంవత్సరంలో జరిగిన పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియనే జాతీయ భారత ఎలక్షన్ కమిషన్ పోస్ట్ ఫోన్ చేసి సంతు రవిదాస్ ఉత్సవాలు అయిపోయాకనే ఎలక్షన్ కమిషన్ పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలని నిర్వహించింది ఎందుకంటే ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో జరిగే సంతు రవిదాస్ జన్మదిన ఉత్సవాలకు పంజాబ్, ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాల నుండి లక్షలాది,కోట్లాది మంది చమర్, రవిదాసియా కులస్తులు ఉత్తర ప్రదేశ్ లోని సంతు రవిదాస్ మందిరాన్ని సందర్శిస్తారు.

కాన్షీరాం తర్వాత వారి సిద్ధాంతాన్ని తన భుజస్కందాలపై వేసుకొని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) వేదికగా డా.విశారదన్ మహారాజ్ గత 15ఏళ్లుగా తెలంగాణ కేంద్రంగా దక్షిణ భారతదేశంలో పూలే అంబేడ్కర్ కాన్షీరాంల ఉద్యమాన్ని పునర్జీవింప చేసి ముందుకు కొనసాగిస్తున్నరు. సంతు రవిదాస్ జయంతి ఉత్సవాలలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజాన్ని జాగృత పరుస్తూ ప్రతి సంవత్సరం కూడా డీఎస్పీ నాయకులు, కార్యకర్తల చేత సంతు రవిదాస్ జన్మదిన ఉత్సవాలను తెలంగాణలో ఒక అద్భుతమైన మహత్తర కార్యంగా చేయిస్తూ కాన్షీరాం పోరాట స్ఫూర్తిని విశారదన్ మహారాజ్ ముందుకు నడిపిస్తున్నారు.

కాన్షీరాం వలే సంతు రవిదాస్ ఉద్యమాన్ని ప్రేరణగా తీసుకొని నాడు కాన్షీరాం ఉత్తర భారతంలో జాట్, ఠాగూర్ వర్గాన్ని రాజకీయ ప్రత్యర్థులుగా చూయిస్తూ బహుజన సమాజాన్ని ఏకం చేస్తే, కాన్షీరాం వలె విశారదన్ మహారాజ్ కూడా తెలంగాణలో 10శాతం అగ్రకులాలని 90శాతం బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజకీయ ప్రత్యర్థులుగా చూయిస్తున్నారు. కాబట్టి విశారదన్ మహారాజ్ కాన్షీరాం వలే సంతు రవిదాస్ ప్రేరణతో భవిష్యత్ లో గొప్ప సామాజిక రాజకీయ సాంస్కృతిక ఫలితాలు సాధిస్తారాని చెప్పడంలో ఎలాంటి అతియశోక్తి లేదు ఎందుకంటే సత్యాన్ని విజయం ఆలస్యం గా వరిస్తుందానేది జగమెరిగిన సత్యం. బుద్ధుని తర్వాత సమానత్వం కోసం పాటుపడిన ప్రముఖ వ్యక్తుల్లో ముఖ్యులు నిజమైన సమత మూర్తి సంతు రవిదాస్ మహారాజ్ బోధించిన విలువలని ప్రభుత్వాలు తూచా తప్పకుండా పాటిస్తే, భారతదేశాన్ని కుల మత వర్గ రహిత ఎలాంటి తారతమ్యాలు లేని సమాజంగా నిర్మించుకోగలం.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-ఊట్కూర్

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని రైతు వేదిక భవనంలో మంగళవారం దాదాపు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు దాదా 136 మందికి వచ్చాయి. కార్యక్రమంలో తహసిల్దార్ చింత రవి, ఏపీడీఓ ధనంజయ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, ఎల్కోటి నారాయణ రెడ్డి, ఎం.మోహన్ రెడ్డి, నిల్‌గుర్తి గ్రామ నాయకులు కృష్ణార్జున్ రెడ్డి, ఓబ్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, పులిమామిడి గ్రామం మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్, స్థానిక నాయకులు, పెద్దలు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఓబ్లాపూర్ గ్రామానికి నాలుగు కళ్యాణ లక్ష్మి చెక్కులను మక్తల్ నియోజవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే చేతుల మీదగా లబ్ధిదారులు తీసుకోవటం జరిగిందని ఓబ్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ తెలిపారు.

శివస్వాములకు ముస్లిం యువకుడి అన్నదానం

- అన్ని మతాలు సమానమని చాటి చెప్పిన అబ్దుల్



నవతెలంగాణ - ఊట్కూర్

అన్ని కులాలు మతాలకు ఒకటి అని వాటిని గౌరవించాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందని ఉద్దేశంతో కొత్తపల్లి గ్రామంలో ముస్లిం యువకుడు శివ స్వాములకు అన్నదానం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన విరాలు ప్రకారం.. మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ అనే ముస్లిం యువకుడు శివ స్వాములకు (అన్నదానం) బిక్ష పెట్టాడు. ఆ గ్రామంలో ఒకే ముస్లిం కుటుంబం ఉన్న కాని అందరితో, కలిసి మెలసి ఉంటూ అందరి కుల మతాలను గౌరవిస్తున్నాడు. గ్రామంలో కుల మత బేధాలు లేవు అందరం సమానమని భావిస్తారు. అన్ని మతాలను నేను నమ్ముతానని అబ్దుల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిచ్చుటన ఏర్పాటు చేసిన అబ్దుల్ కుటుంబ సభ్యులు అందరికీ ఆ శివయ్య ఆశీర్వాదం ఇవ్వాలని శివ స్వాములు అందరూ దీవించారు. కార్యక్రమంలో స్వాములు కే.బలరాం, కె.రమేష్, టి.రామాంజనేయులు, ఆర్.నర్సిములు, సి.వి.అశోక్, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలకు షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఊట్కూర్

మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలకు వేసవి కాలం వస్తుంది కావున వెంటనే షేడ్ నెట్‌లు ఏర్పాటు చేయాలని ఏపీఓ సత్యప్రకాష్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని మొగ్దుంపూర్, బిజ్వార్ గ్రామాలలోని నర్సరీలను ఈసీ మహిపాల్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా బ్యాగులకు నీటిని సరఫరా చేయాలని, మొక్కలు ఏపుగా పెరిగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులకు, సీనియర్ మేట్లకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలు ఉపాధి హామీ పనులు ప్రారంభం చేయాలని, రహదారి మొక్కలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొమ్ము లక్ష్మమ్మకు నాయకుల పరామర్శ

వెల్దండ : మండల కేంద్రంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన కొమ్ము లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డితో కలిసి సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ప్రభుత్వ మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, పుల్లయ్య, కిష్టాలు, మహేష్, అంజి, శ్రీను, కృష్ణయ్య, చంద్రయ్య, సత్యం, ఉడుత పరమేష్, భరత్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ -గద్వాల
గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

బ్యాంకు సేవలపై అవగాహన



నవతెలంగాణ - గట్టు
సమాజంలోని ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలపై తప్పని సరిగా అవగాహన పెంచుకోవాలని కౌన్సిలర్ ప్రకాష్ తెలియజేశారు గట్టు మండల పరిధిలోని బుధ వారం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో సోసైటి ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలను నిర్వహించే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు చేసే క్రమంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. బ్యాంకులు అందించే బీమా సౌకర్యాలను పిఎంఎస్‌బివై పిఎంజెజెబి వై ఏ పి వై తప్పని సరిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్త వహించాలని తెలియజేశారు అంతేకాకుండా ఎవరో తెలియకుండా మేము బ్యాంకు ద్వారా ఫోన్ చేస్తున్నాము మీ ఆధార్ నెంబరు లేక మీయొక్క అకౌంట్ నెంబరు చెప్పండి దానికి మీ మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుందన్నారు. ఎంతోమంది ఈరోజుల్లో ఫోన్లో చేస్తున్నారు కనుక అలా ఎవరికి పడితే వాళ్లకి ఓటిపి నెంబర్లు చెప్పకూడదని ఆయన తెలియజేశారు.వాటి వలన ఎన్నో ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అపార్ నంబర్ ను బేస్ లైన్ మిడ్లైన్ మార్కులను ఎంట్రీ చేయాలి

నవతెలంగాణ - ధరూర్
ధరూర్ మండల పరిధిలోని యూపీఎస్ చిన్న పాడు పాఠశాలను సందర్శించారు. విద్యార్థులందరికీ అపార్ నంబర్ ను మరియు బేస్‌లైన్ ,మిడ్లైన్ మార్కులను ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వంటను శుభ్రంగా నాణ్యతగా చేయాలని ఉపాధ్యా యులకు సూచించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ గట్టు మండల అధ్యక్షులుగా బోయ నాగరాజు



నవ తెలంగాణ - గట్టు
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల అధ్యక్షులుగా బోయ నాగరాజు ఏకగ్రీవంగా నియమి తుల య్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్ గౌడ్ బోయ నాగరాజు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లా డుతూ.. తనపై నమ్మకంతో గద్వాల జిల్లా గట్టు మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ సహాయకులు పరశురాం మరియు ఇతరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు

నవతెలంగాణ - గట్టు
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా ఎం.హనుమంతు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈడిగ మహేష్ గౌడ్ ఎం.హనుమంతు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ సహాయకులు పరిసరాం ఇతరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ లో మెరిసిన సంగాల బిడ్డ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
మంగళవారం వెలువడిన JEE మెయిన్స్ 2025 ఫలితాల్లో ఉద్యోగ సంఘ నాయకులు సంగాల వేణుగోపాల్ రెడ్డి, జమున ల కుమార్తె, దీక్షిత 99.49 శాతం సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. తన ప్రాథమిక విద్యా భ్యాసంను స్థానిక కాకతీయ పాఠశాలలో పూర్తి చేసింది, ప్రస్తుతం ఇంటర్ హైదరాబాద్ లోని నారాయణ కళాశాలలో చదువుతున్నది. తన విజయం వెనుక పెద్దనాన్నలు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంగాల గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి బాబాయ్ సీనియర్ ఆడిటర్ మహేశ్వర రెడ్డి ల కృషి చాలా ఉంది అని దీక్షిత తెలిపారు. ముంబయి iit లో సీటు సాధించడం తన లక్ష్యమని తెలిపారు.



గురుకుల పాఠశాలల్లో మటన్ సరఫరా చేసేందుకు దరఖాస్తులు

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల
తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు మటన్ సరఫరా చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి యం.పి. రమేశ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి, జిల్లాలోని మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు మటన్ సరఫరా చేయుటకు అర్హులైన సరఫరాదారుల నుండి సీల్డు వేసిన దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని తెలిపారు. దరఖాస్తుదారులు లైసెన్స్ పొందిన వారు ఉండాలని, కనీసం మూడు సంవత్సరాల సరఫరా అనుభవం కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము , జోగుళాంబ గద్వాల నుండి పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 13 నుండి 15 వరకు స్వీకరించి, ఫిబ్రవరి 17న అధికారికంగా ఓపెన్ చేసి అర్హులుకు సమాచారం అందజేస్తారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల సరఫరాదారులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 7013032567 నెంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు.

విద్య కోసం 15శాతం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ - గట్టు
మండలం టిపిఎస్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ కోకన్వీనర్ మాట్లాడుతూ తెలంగాణ లో వచ్చే రాష్ట్ర బడ్జెట్లో విద్య కోసం 15శాతం నిధులు కేటాయించాలన్నారు. విద్య కోసం రాష్ట్రంలో ఎంతోమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నారు అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా 25శాతం మంది ప్రవేట్ పాఠశాలలో పేద విద్యార్థులను చేర్చుకోవాలని వారు తెలియజేశారు అనంతరం ఎంపీడీవోకు తహసీల్దార్ సలీం కి వినతిపత్రం అందజేశారు ఈ టాస్ కమిటీ సభ్యులు అశ్విని, స్పందన, గంగోత్రి, అఖిల, మల్లేశ్వరి, బేబీ శాలిని, లూసమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు :కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
అపార్ ఐడీ ల నమోదు, పీ.యం. శ్రీ పనులను వేగ వంతంగా పూర్తి చేయాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధాన ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధి కారులు, హెడ్మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ PM శ్రీపనులను సంబంధించిన నిధులను నిబంధనల మేరకు ఖర్చు పెట్టాలని ఆదే విధంగా APAAR నమోదులో రాష్ట్రములోనే వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో అపార్ ((ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) తీసుకువచ్చిందని, ఇది విద్యార్థులకు ఆధార్, పాన్ కార్డులాగా ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడనుందని, ప్రతి విద్యార్థికి పాఠశాలలు, కళాశాలలు ఈ కార్డును జారీ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు గాను పాఠశాలల్లోని విద్యార్థులను మూడు విభాగాలుగా చేసుకోవాలని సూచించారు. మొదటి విభాగంలి లో విద్యార్థి యొక్క పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే APAAR జనరేషన్ కు ఏ ఇబ్బంది లేని పిల్లల లిస్ట్ తయారుచేసుకొని పేరెంట్ ఆమోదం ఫారంలో వారికి APAAR జనరేట్ చేయా లన్నారు.



రెండవ విభాగంలో విద్యార్థుల ఆధార్ కార్డులోని వివరాల ప్రకారం పాఠశాలలో గల అడ్మిషన్ రికార్డు, ఆన్ లైన్ లో UDISE వెబ్- సైట్ లో విద్యార్థి యొక్క పేరెంట్ డిక్లరేషన్ ప్రకారం మార్పులు చేసి జనరేట్ చేయాలన్నారు.

ఇందుకు గాను అడ్మిషన్ రికార్డులో కరెక్షన్ లను %C&DSE జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగాudise లో S03 ఫారంతో MRC నందు మండల విద్యాధికారుల ద్వారా అప్డేట్ చేయించాలి. ఆ తరువాత విద్యార్థికి APAAR జనరేట్ చేయాలి. ఇందుకు సంబందించిన ఉత్తర్వులు, పేరెంట్ డిక్లరేషన్ ఫారం, కాన్సెంట్ ఫారం లను అన్ని గ్రూప్స్ లో షేర్ చేయడం జరిగినదన్నారు.మూడవ విభాగంలి లోని విద్యార్థుల అడ్మిషన్ రికార్డు, udise వివరాలతో ఆధార్ మ్యాచ్ కానీ పిల్లలు, ఆధార్ ప్రకారం రికార్డుల ప్రకారం ఆధార్ కార్డు లను సవరించిన తరువాత APAAR జనరేట్ చేయాలన్నారు.అందరు ప్రధానోపాధ్యాయులు ఇట్టి విషయంలో తక్షణ చర్యలు చేపట్టి జిల్లాలోలోని అందరు విద్యార్థులకు APAAR జనరేట్ చేయాలనీ, లక్ష్యం మేరకు నమోదు చేయని ప్రధాన ఉపాధ్యాయులకు మెమో జారీచేయాలని జిల్లా విద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు.

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం నియమించిన స్టేజ్ 1, స్టేజ్ 2 అర్.ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మంలో కలెక్టర్ పాల్గొని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నదే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు గానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వర్తించేందుకు 255 అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారులకు క్రియాశీలక పాత్ర ఉందని,ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన హ్యాండ్ బుక్‌లోని నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అవగాహన పెంచుకోవాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చట్టం, శాంతి భద్రతలు కాపాడేందుకు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు బ్యాలెట్ పేపర్లు,బ్యాలెట్ బాక్సులు, శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిని అందించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, సమయపాలన కోసం గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థులు మరియు ప్రతిపాదకుల స్థానికతను ఓటరు జాబితా ద్వారా ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రామాణికంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డీపీఓ శ్యామ్ సుందర్,రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గద్వాల జిల్లా బీసీ పొలిటికల్ జెఎసి ఎర్రవల్లి మండల అధ్యక్షునిగా బోయ ఈదన్న నాయుడు



నవతెలంగాణ - ఇటిక్యాల
జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఈ రోజు బుధవారం నాడు బిసి పొలిటికల్ జెఎసి ఎర్రవల్లి మండల అధ్యక్షునిగా బీచుపల్లి గ్రామానికి చెందిన బోయ ఈదన్న నాయుడు నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బోయ ఈదన్న మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతనన్నారు,త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ,స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ , జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్,బోయ ఈదన్న నాయుడు ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- గద్వాల కోటపై బీసీ జెండా ఎగరేద్దాం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల
బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన స్థానిక నాయకులు రవీందర్ గౌడ్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లను నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికపై బీసీ సమాజం ఆందోళన చెందు తుందన్నారు. గత 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా అలాగే జరుగుతుందేమో అన్న అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన రిపోర్టును పునః



సమీక్షించి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి చట్టం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదింప చేసేందుకు కృషి చేయాలన్నారు. బీసీలకు చట్టప రమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దించుతామని, బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, కచ్చితంగా గెలిచేలా వ్యూహాత్మక ఎత్తుగడలు అనుసరిం చాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు అగ్రకుల నాయకులు కుట్రలు చేస్తుంటారని, ఈ సంస్కృతి ఈ జిల్లాలో అధికంగా ఉందని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, వాటిని చేజిక్కించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ కులాలు ఏకమై బీసీ అభ్యర్థులను గెలిపించి గద్వాల కోటపై బీసీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్,వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగ రాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షులు బోయ ఈదన్న, వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ నాయకులు రాఘవేందర్ గౌడ్,దేవర శివ,గంగాధర్ గౌడ్, వసంత చారి, చెలిమిల్ల రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ ను సన్మానం

- బీఎస్పీ అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజ్



నవతెలంగాణ - ఇటిక్యాల
జోగుళాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండల నూతన తహసీల్దార్ గా ఇటీవల భద్రప్ప బాధ్యతలు తీసుకున్నారు.బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన్న తహసీల్దార్ భద్రప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఎస్పీ అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు మాట్లాడుతు.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. అదేవిధంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని తహసీల్దార్ భద్రప్పను కోరారు.ఇందుకు గాను తహసీల్దార్ భద్రప్ప సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పార్టీ నాయకులు మండల భాధ్యులు ఆకేపోగు భాస్కర్, వావిలాల గ్రామ అధ్యక్షులు నాగరాజు, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కురువ రామకృష్ణ , భాస్కర్ ఇతరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత..

నవతెలంగాణ-వెల్దండ
మండల పరిధిలోని గానుగట్టు తండాలకు చెందిన భీమయ్య పేరిట మంజూరైన రూ.44వేల, రవీందర్ పేరిట మంజూరైన రూ.48 వేల సీఎం సహాయ నిధి చెక్కులను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేరక రాజశేఖర్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో హైదరాబా ద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రి బిల్లుల సహాయంతో ముఖ్యమంత్రి సహాయనిధికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, భీమరాజు, వెంకటయ్య, దాసు, రాములు, మల్లేష్, రామస్వామి, బిక్షపతి, చంటి పాల్గొన్నారు.



కొల్లాపూర్ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం.



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్
కొల్లాపూర్ రేంజ్ అటవీ శాఖ తరపున నుండి కొల్లాపూర్ పరిసర గ్రామాల్లో నార్లపూర్, మొల్లచింతపల్లి, ముకుడిగుండం, కొల్లాపూర్ దీక్షలో ఉన్న శివ స్వాములకు మొల్లచింత పల్లి లో అటవీ క్వార్టర్స్ లో అన్నదానం కార్యక్రమం చేశారు. అదేవిధంగా అటవి లో జరిగే అగ్ని నివారణ చర్యల గురించి అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ ఎఫ్ ఆర్ వో కె చంద్ర శేఖర్, లింగాల ఎఫ్ఆర్ఓ ఈశ్వర్, సెక్షన్ అధికారులు ముజీబ్ ఘోరి, శివ, నీలేష్, జయరాజ్, మాల్లేష్, బీట్ అధికారులు నవీన్, నాగార్జున, కిరణ్, శ్యామ్, లిఖిత, రామాంజన్, మాధవి కొల్లాపూర్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సోమశిల లో ఏఐసిసి ఆదివాసీ గిరిజనుల శిక్షణా తరగతులు..



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి ఆధ్వర్యంలోకొల్లాపూర్ మాజీ జడ్పీటీసీ మేనావత్ హనుమంతు నాయక్ అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆదివాసీ గిరిజన నాయకుల మరియు కార్యకర్తల శిక్షణ తరగతులను కృష్ణా నదీ పరివాహక ప్రాంతం సోమశిల లో ఏఐసిసి ఆదివాసీ గిరిజనుల శిక్షణా తరగతుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యటన శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు , తెలంగాణ ట్రైకా చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, మహబూబ్‌నగర్ జిల్లా నాయకుడు లింగన్న నాయక్ ఉమ్మడి జిల్లా గిరిజన నాయకులు వివిధ నియోజకవర్గం గిరిజన నాయకులు. వివిధ తండాలనుండి పెద్దలు. యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులను వివిధ అంశాలపై బోధించడానికి ప్రొఫెసర్లు మరియు సైకాలజీష్టులు అలాగే రాష్ట్ర మంత్రులు రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యే లు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వందలాది మందికి పైగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

' 42 శాతం బీసీలకు సీట్ల పంపిణీలో బీజేపీ, బిఆర్ఎస్ వైఖరి ? '

నవతెలంగాణ-తాడూరు
నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో పత్రికా ముఖంగా బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్ మాట ప్రకారం బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బీసీలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తామని మీరు ఇవ్వగలరా చెప్పాలని బిజేపి,బిఆర్ఎస్ పార్టీ లకు అసెంబ్లీలో సవాల్ విసరారు. నేటికీ ఓ ఒక్క పార్టీ కూడా సానుకూలంగా స్పందించక పోవడం అంటే బిసీలపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని గడ్డం విజయ్ వ్యాఖ్యాని ంచారు.ఈ సంధర్భంలో ఏ పార్టీ సవాల్ ను స్వీకరించకపోవడం వలన కాంగ్రెస్ బీసీలకు 42 శాతం సీట్ల పంపిణీలో నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందని తెలిపారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు సిఎం రేవంత్ రెడ్డి గారి సవాల్‌పై తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు.